News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :362 | ఖమ్మం | శనివారం ఫిబ్రవరి 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాహుల్ గాంధీది ఏ కులం.. ఏ మతం..?



- రేవంత్ రెడ్డి ఆ విషయం మరిచిపోయినట్లున్నారు: మోదీ కులం వ్యాఖ్యలపై బండి సంజయ్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నుండి దారి మళ్లించే ప్రయత్నమని ఆరోపణ
- అందుకే మోదీ కులంపై చర్చను కోరుతున్నారన్న బండి సంజయ్
- గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోదీ ఓబీసీ జాబితాలో ఉన్నారని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ గాంధీ అని మీకు తెలుసా అని ఎద్దేవా

పధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ఋఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నుండి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ప్రధాన మంత్రి కులం గురించి రేవంత్ రెడ్డి చర్చిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన

వివరాలు 2లో..



# తెలంగాణకు నిధులివ్వని మోదీపై యుద్ధం

కేసీఆర్ ఫ్యామిలీకి తెలంగాణలో జీవించే హక్కే లేదు

### మోడీ కన్వర్టెడ్ బీసీ.. దమ్ముంటే కేంద్రం కుల గణన చేయాలి

- నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు, కార్యకర్తగా మిగిలిపోయేందుకు సిద్ధం: రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు కుల గణన చేపట్టామన్న రేవంత్ రెడ్డి
- కులాల లెక్కలను పక్కాగా తేల్చామని స్పష్టీకరణ
- క్రమశిక్షణ కలిగిన సీఎంగా బాధ్యత తీసుకున్నానని వెల్లడి

### కేసీఆర్ ది కాకి లెక్కల సర్వే

- ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ
- కులగణన కోసం మోదీపై ఒత్తిడి పెరుగుతుందనే బీజేపీ మా సర్వే తప్పంటోంది
- సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను బహిష్కరించాలి
- బీసీ సంఘాలు బీఆర్ఎస్, బీజేపీ ట్రాప్‌లో పడొద్దు: సీఎం

వివరాలు 2లో..

## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు... కూటమి ప్రభుత్వ నిర్ణయం



- వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లు
- నామినేషన్ పద్ధతిలో అర్హత, నైపుణ్యం ఆధారంగా నియామకం
- ఏడాది కాలానికి బ్రాండ్ అంబాసిడర్ల నియామకం

వివరాలు 2లో..

## రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదు



- రేవంత్ రెడ్డిపై మరోసారి విమర్శలు గుప్పించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదన్న ప్రవీణ్ కుమార్
- ప్రతిభ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని మండిపాటు
- నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన నందినికి రూ. కోటి నజరానా ప్రకటించాలని డిమాండ్

వివరాలు 2లో..

## ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు



- తన ఓటమిపై ఎర్రబెల్లి దయాకరరావు కీలక వ్యాఖ్యలు
- కేసీఆర్ ప్రోత్సాహంతోనే పోటీ చేసినట్లు వెల్లడి
- కేసీఆర్ తెలంగాణను పదేళ్లు దార్శనికతతో పాలించారన్న మాజీ మంత్రి

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతానని తనకు ఆరు నెలల ముందే తెలుసని వ్యాఖ్యానించారు. కానీ కేసీఆర్ ప్రోత్సాహంతో పోటీ చేసినట్లు చెప్పారు. కేసీఆర్ తెలంగాణను పదేళ్లు దార్శనికతతో పాలించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పదిహేను

వివరాలు 2లో..

## భారత్‌కు ఎఫ్-35

- శత్రుభీకర యుద్ధవిమానాలను విక్రయించేందుకు అమెరికా అంగీకారం
- తహవ్వూర్ రాణా అప్పగింతకూ సై
- మోదీ-ట్రంప్ భేటీలో పలు కీలక నిర్ణయాలు
- 2030 కల్లా 50 వేల కోట్ల డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్య బంధమే లక్ష్యం
- వాషింగ్టన్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లు పెంచనున్న ఢిల్లీ
- సుంకాల్లో భారత్‌కు మినహాయింపులుండవన్న ట్రంప్
- త్వరలో మెగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటామని ప్రకటన
- అక్రమ వలసదారులను వెనక్కి తీసుకునేందుకు సిద్ధమన్న మోదీ






భారత రక్షణ సామర్థ్యాలు మరింత ఇనుమడించేలా కీలక ముందడుగు పడింది. శత్రుభీకరమైన ఎఫ్-35 యుద్ధవిమానాలను మన దేశానికి విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది. వాషింగ్టన్‌లో ప్రధాని మోదీతో భేటీ అనంతరం అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు ప్రకటన చేశారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున శ్వేతసౌధంలో ఈ ఇద్దరు నేతలు సమావేశమై.. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై విస్తృతంగా సమాలోచనలు జరిపారు.

వివరాలు 2లో..

## తలపై కత్తితో పొడిచి.. నోట్లో యాసిడ్ పోసి.. యువతిపై అత్యాచారం

- అన్నమయ్య జిల్లాలో ఘోరం
- తన ప్రేమను కాదన్నదనే కోపంతో అఘాయిత్యం
- ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న బాధితురాలు



ప్రేమ పేరుతో తమ కూతురును ఓ యువకుడు వేధిస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయం చేశారు. పెళ్లి చేసి పంపిస్తే కూతురు సంతోషంగా ఉంటుందని భావించారు. అయితే, ఆ యువకుడు పగతో తమ కూతురు జీవితాన్ని నాశనం చేస్తాడని ఊహించలేకపోయారు. ఏపీలోని అన్నమయ్య

వివరాలు 2లో..

## రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పూర్తి చేయాలి

- ఆ పాఠశాలలకు స్థలాలను త్వరగా కేటాయించాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం స్థలాలను గుర్తించాలన్న ముఖ్యమంత్రి
- అనుమతులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయం చూడాలన్న రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



## ఇండియా టుడే సర్వేలో సీఎం చంద్రబాబుకు 4వ స్థానం



- జాతీయస్థాయిలో ఉత్తమ సీఎం సర్వే
- చంద్రబాబు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చారన్న పార్థసారథి
- చంద్రబాబుపై పెట్టుబడిదారులకు అపారమైన నమ్మకం అని వెల్లడి

ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఆసక్తికర అంశం వెల్లడించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ సీఎంల జాబితాలో చంద్రబాబుకు 4వ స్థానం లభించిందని తెలిపారు. ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడే ఈ సర్వే నిర్వహించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పార్థసారథి స్పష్టం చేశారు. చంద్రబాబుపై పెట్టుబడిదారులకు అపారమైన నమ్మకం అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పట్టాలెక్కించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. యువతకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి వివరించారు.

## దేశం, ప్రజలు బాగుండాలని వేడుకున్నా..

- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- తమిళనాడులోని ఆలయాల సందర్శన

వివరాలు 2లో..



## వంశీకి ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

### 'ఎక్స్'లో పోస్టు చేసిన వైకాపా అధ్యక్షుడు జగన్

'మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో చంద్రబాబు, కూటమి సర్కారు వ్యవహరిస్తున్న తీరు అన్యాయంగా ఉంది. వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన భద్రతకు ఎలాంటి సమస్య తలెత్తినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ శుక్రవారం

వివరాలు 2లో..



# తెలంగాణకు నిధులివ్వని మోదీపై యుద్ధం

**మోడీ కన్వర్టెడ్ బీసీ.. దమ్ముంటే కేంద్రం కుల గణన చేయాలి: సీఎం రేవంత్ సవాల్**

హైదరాబాద్: ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మో సం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణపై శుక్రవారం (ఫిబ్రవరి 14) గాంధీ భవన్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సర్టిఫికేట్స్ లో మోడీ బీసీ కానీ.. ఆయన మనసు అంత బీసీ వ్యతిరేకి అని విమర్శించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్ లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

**కేసీఆర్ ఫ్యామిలీకి తెలంగాణలో జీవించే హక్కే లేదు: సీఎం రేవంత్**

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిపై విపక్షం దుష్ప్రచారం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణపై శుక్రవారం (ఫిబ్రవరి 14) గాంధీ భవన్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. మొత్తం 5 కేటగిరీల కింద కుల గణన వివరాలు సేకరించామని.. కుల గణన తుది నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని బీసీ జనాభా 56.33 శాతం ఉందని వెల్లడించారు. గతంలో సర్వే చేసి వివరాలు వెల్లడించకుండా దాచిన వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఇప్పటిదాకా ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పటిష్టంగా, శాస్త్రీయంగా కుల గణన సర్వే చేయించామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ ఫ్యామిలీకి తెలంగాణ సమాజంలో నివసించే హక్కు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా సర్వేలో పాల్గొనేలా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇంటి ముందుకు మేలుకొలుపు డప్పు కొట్టండని అన్నారు. కులగణనపై ప్రణాళిక ప్రకారమే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. మైనార్టీల లెక్క ఎలా తీశామని కొందరు ప్రశ్నిస్తున్నారు.. బీసీ-ఈ గ్రూప్ కింద 4 శాతం రిజర్వేషన్ ఉంది కాబట్టే మైనార్టీల లెక్క తీశామని క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఒక్కరోజే సర్వే చేసి కాకి లెక్కలు చూపించారని.. కాకి లెక్కలతో సర్వే చేసి.. మా సర్వే తప్పంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే కరెక్ట్ అయితే.. ఎందుకు వివరాలు ఇన్నాళ్లు వెల్లడించలేదని నిలదీశారు. కులగణనపై విపక్షాలది దుష్ప్రచారం మాత్రమేనన్నారు.

సీనియర్ మంత్రులను కుల గణన సర్వేలో సభ్యులుగా చేర్చామని.. కుల గణనపై నిర్దిష్టమైన ప్రణాళిక రచించి ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు అప్పగించామని తెలిపారు. మొత్తం లక్షా 4 వేల ప్రభుత్వ అధికారులు సర్వేలో పాల్గొన్నారని.. 3 రోజుల్లో 150 ఇండ్లను సర్వే చేసేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. 95 వేల యూనిట్లుగా విభజించి 95 వేల మంది ఎన్ రోలర్స్ ని నియమించామని తెలిపారు. మొత్తం 45 రోజుల పాటు సర్వే చేసి రిపోర్టు తయారు చేయించామని చెప్పారు. అధికారులు ఒకటికి 4 సార్లు ప్రతీ ఇంటికి తిరిగి వివరాలు సేకరించారన్నారు. సర్వే వివరాలను కేటీఆర్ లాంటి వాళ్లు తప్పుబడతారని యాజమానుల సంతకాలు తీసుకున్నామన్నారు. అలాగే.. 36 వేల మంది డేటా ఆపరేటర్లతో సర్వేను ఆన్ లైన్ చేయించామని పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీది ఏ కులం.. ఏ మతం..?

- మొదటి పేజి తరువాయి

'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే నరేంద్ర మోదీ ఓబీసీ జాబితాలో చేరారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి విస్మరించారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, అసలు రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏ మతానికి చెందిన వారో కూడా చెప్పాలని నిలదీశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ అని మీకు తెలుసా? అని అడిగారు. హిందూ మతంలో తండ్రి కులం సంక్రమిస్తుందని ఆయన అన్నారు. ఎవరు చట్టబద్ధంగా మారారనే (కులం లేదా మతం) విషయంపై చర్చించాలనుకుంటే 10 జన్‌పథ్ నుండి ప్రారంభిద్దామని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దృష్టి మరల్చాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని, కానీ సాధ్యం కాదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు.

# రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదు

అన్ని రంగాలను నాశనం చేసినట్టే విద్యారంగాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో ప్రవేశం కోసం ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారని... రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులయిందని అన్నారు. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభ పాఠశాలలను నెలకొల్పారని... ఆ పాఠశాలల నుంచి ఎంతో మంది ఇంజినీర్లు, డాక్టర్లు వచ్చారని... రేవంత్ హయాంలో ఆ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మెడికల్ కాలేజీల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన నందిని బ్యాడ్మింటన్ లో నేషనల్ గేమ్స్ లో బంగారు పతకాన్ని సాధిస్తే... రేవంత్ ప్రభుత్వం ఆమెకు ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థిని అయినందుకే ఆమెను పట్టించుకోలేదా? అని ప్రశ్నించారు. తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే... వీరితో పాటు టీన్యూస్ రిపోర్టర్ పై కూడా కేసులు పెట్టారని విమర్శించారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పీఎస్ లో 2 గంటల సేపు విచారించారని చెప్పారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పీఎస్ లో పెడతారా? అని మండిపడ్డారు.

# రెండేళ్లలో ఇంటిగ్రేటేడ్ స్కూల్స్ పూర్తి చేయాలి

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని విద్యా శాఖ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం (ఫిబ్రవరి 14) విద్యా శాఖ ఉన్నతాధికా రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల సేకరణ, ఇతర పనుల పురోగతిని ఆరా తీశారు సీఎం రేవంత్. నియోజకవర్గాల్లో ఎక్కడైతే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి త్వరగా స్థలాలను గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, దీనిపై వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని సూచించారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వంద శాతం పనులు పూర్తికావాలని

ఆదేశించారు. అలాగే.. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా పూర్తి స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# భారత్‌కు ఎఫ్-35

- మొదటి పేజి తరువాయి

అనంతరం దిల్లీకి అనుకూలంగా పలు నిర్ణయాలు వెలువడ్డాయి. అమెరికా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లను పెంచడంతోపాటు 26/11 ముంబయి ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించడం వంటివి అందులో ఉన్నాయి. సుంకాల విషయంలో దిల్లీకి మినహాయింపులేవీ ఉండబోవని ట్రంప్ స్పష్టంచేయడం కాస్త ఇబ్బందికర అంశమే అయినా.. ద్వైపాక్షిక వాణిజ్య బంధం విలువను 2030 కల్లా 50 వేలకోట్ల డాలర్లకు పెంచుకునేలా మెగా వాణిజ్య ఒప్పందాన్ని త్వరలో కుదుర్చుకుంటామని ఇరుదేశాలూ ప్రకటించడం ఊరట కలిగించేదే. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో మోదీకి ట్రంప్ ఆత్మీయస్వాగతం పలికారు. చాలాసేపు కరచాలనం చేసి, ఆయన్ను ఆలింగనం చేసుకున్నారు. మోదీని అద్భుత వ్యక్తిగా, గొప్ప స్నేహితుడిగా అభివర్ణించారు. 'మోదీ.. మిమ్మల్ని మిస్సయ్యాం. చాలా మిస్సయ్యాం' అని వ్యాఖ్యానించారు. ద్వైపాక్షిక భేటీ అనంతరం మోదీ, ట్రంప్ ఉమ్మడిగా 44 నిమిషాలపాటు విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

**వాణిజ్య లోటు తగ్గించుకునేలా..: ట్రంప్**

భారత్‌తో తాము దాదాపు నాలుగున్నర వేలకోట్ల డాలర్ల వాణిజ్య లోటును కలిగిఉన్న సంగతిని విలేకర్ల సమావేశంలో ట్రంప్ గుర్తుచేశారు. దాన్ని తగ్గించడానికి వాషింగ్టన్ నుంచి దిల్లీ మరింత చమురు, గ్యాస్, మిలిటరీ హార్డ్‌వేర్ కొనుగోలు చేస్తుందని తెలిపారు. సుంకాల విషయంలో మాత్రం భారత్‌నూ వదలబోమన్నారు. దిల్లీ ఎంతగా సుంకాలు విధిస్తే.. అంతగా తామూ విధిస్తామని స్పష్టంచేశారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ చాలా ఎక్కువగా సుంకాల భారం మోపుతోందంటూ అసంతృప్తి వ్యక్తంచేశారు. మెగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు దిల్లీ-వాషింగ్టన్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. భేటీలో కుదిరిన అంగీకారంతో.. భారత్‌కు అతిపెద్ద చమురు, గ్యాస్ సరఫరాదారుగా అమెరికా అవతరించే అవకాశాలున్నాయని చెప్పారు. ఈ ఏడాది నుంచీ దిల్లీ తమవద్ద మిలిటరీ కొనుగోళ్లను భారీగా పెంచుతుందన్నారు. ఎఫ్-35 స్టెల్త్‌యుద్ధవిమానాలను భారత్‌కు విక్రయించేందుకు మార్గం సుగమం చేస్తున్నట్లు ప్రకటించారు.

**రాణా తర్వాత మరిన్ని అప్పగింతలు**

ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పును ఎదుర్కొనేందుకు దిల్లీ-వాషింగ్టన్ మునుపెన్నడూ లేనంత కలిసికట్టుగా పనిచేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు వెంటనే అప్పగించాలని తన సర్కారు నిర్ణయించినట్లు ప్రకటించారు. దిల్లీ వినతుల మేరకు మరికొన్ని అప్పగింతలు కూడా ఉండబోతున్నాయని చెప్పారు.

**చైనా విషయంలో సాయం చేస్తా**

భారత్-చైనా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతుండటాన్ని తాను చూస్తున్నానని ట్రంప్ అన్నారు. అక్కడ పరిస్థితులు మెరుగుపడేలా సాయం చేయడానికి సంసిద్ధత వ్యక్తంచేశారు. భారత్-పశ్చిమాసియా-ఐరోపా ఆర్థిక నడవా నిర్మాణం విషయంలో పరస్పరం సహకరించుకోవాలని దిల్లీ-వాషింగ్టన్ నిర్ణయించుకున్నట్లు చెప్పారు. భారత్-అమెరికా మధ్య సుంకాలపై అందరి దృష్టి నెలకొన్న నేపథ్యంలో 'మోదీ, ట్రంప్‌లలో మెరుగ్గా బేరసారాలు చేసేదెవరు?' అని ఓ విలేకరి ప్రశ్నించగా.. 'ఆ విషయంలో నాకంటే మోదీయే మెరుగు' అని ట్రంప్ తక్కున సమాధానమిచ్చారు.

**మెరుగైన ప్రపంచం కోసం..: మోదీ**

భారత్-అమెరికా సహకారం మెరుగైన ప్రపంచానికి రూపునిస్తుందని మోదీ పేర్కొన్నారు. రానున్న దశాబ్దంకోసం ఇరుదేశాల మధ్య రక్షణ సహకార ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేసుకోనున్నట్లు ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు పరిష్కారం కొనుగొనేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు తాను మద్దతిస్తున్నట్లు చెప్పారు. ఆ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా శాంతివైపు నిలబడిందని పునరుద్ఘాటించారు.

**వ్యక్తుల విషయాలను ఎప్పుడూ చర్చించం**

ట్రంప్‌తో భేటీలో ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్‌అదానీ కేసు విషయం చర్చకు వచ్చిందా అని ఎదురైన ప్రశ్నకు మోదీ తనదైన శైలిలో బదులిచ్చారు. "భారత్ ప్రజాస్వామ్య దేశం. యావత్ ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా మేం పరిగణిస్తాం. రెండు దేశాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నేతలు ఎప్పుడూ వ్యక్తుల విషయాలను చర్చించరు" అని పేర్కొన్నారు.

**చట్టవిరుద్ధంగా వస్తే ఆ హక్కు ఉండదు**

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారత పౌరులను వెనక్కి తీసుకునేందుకు భారత్ సిద్ధమని ప్రధాని ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఇది ప్రపంచమంతటికీ వర్తిస్తుందని తెలిపారు. "యువత, పేదలు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నారు. మానవ అక్రమరవాణా కూపంలోకి వెళ్తున్నారు. ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21 కోట్లకు పైగా టోకరా

తెలంగాణ ఆ ర్టీసీకి ప్రకటనల పేరుతో 'గో రూరల్ ఇండియా' అనే సంస్థ కోట్లాది రూపా యల మేర టోకరా వేసినట్టు వెల్లడైంది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ 'గో రూరల్ ఇండియా'కు చెందిన రూ.6.47 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలి కంగా జప్తు చేసింది. బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వలేదని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా వివిధ అనుబంధ కంపెనీల ద్వారా వ్యాపారం నిర్వహించినట్లు ఈడీ గుర్తించింది. ప్రకటనల పేరుతో ఎంతోమంది కస్టమర్ల నుండి వచ్చిన డబ్బులను సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లుగా ఈడీ విచారణలో వెల్లడైంది. టీజీఎస్ఆర్టీసీకి ఇవ్వాల్సిన రూ.21.72 కోట్ల బకాయిలను చెల్లించకుండా తమ అనుబంధ సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ తేల్చింది.

## ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు

- మొదటి పేజి తరువాయి

నెలల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించిందని విమర్శించారు. ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌కు 100 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమయ్యారని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గత ఆరు నెలలుగా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ పనితీరుపై వాకబు చేయడానికి ఇటీవల వరంగల్‌కు రావడానికి రాహుల్ గాంధీ ప్రయత్నించారని, కానీ తన నిజస్వరూపం బయటపడుతుందని ముఖ్యమంత్రి ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఆయన పర్యటనను రద్దు చేయించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సోదరులు, ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు.

## దేశం, ప్రజలు బాగుండాలని వేడుకున్నా..

దేశం, ప్రజలు బాగుండాలని పళని మురుగన్‌ను వేడుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా శుక్రవారం మదురై మీనాక్షి అమ్మవారు, సోమసుందరేశ్వరుడిని దర్శించుకున్నారు. అమ్మవారికి సారె, చీర, పుష్ప ఫలాలను సమర్పించారు. ఆలయంలోని శిల్పకళను, దాని ప్రాశస్త్యం, విశిష్టతలను ఆలయ పండితులు పవన్‌కు వివరించారు. అక్కడికి వచ్చిన పలువురు భక్తులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. సమీపంలోని తిరుప్పరకుండ్రంలో ఉన్న శ్రీమురుగన్‌స్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. ఆలయం లోపలున్న వేద పాఠశాలను సందర్శించారు. అనంతరం పళని మురుగన్ ఆలయానికి వచ్చారు. రోప్‌కార్ ద్వారా కొండపై ఆలయానికి చేరుకున్న ఆయనకు నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత పవన్ కల్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ.. పళని నుంచి తిరుపతికి నిత్యం బస్సు నడిచేదని, కరోనా కారణంగా ఆగిపోయినట్లు ఇప్పుడే తెలిసిందని అన్నారు. ప్రభుత్వం, ఏపీ రోడ్డు రవాణా సంస్థ అధికారులతో మాట్లాడి మళ్లీ బస్సు సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పళనిలోనే తిరుమల దర్శనం, సేవలకు టికెట్ల బుకింగ్ చేసేలా సమాచార కేంద్రాన్ని ప్రారంభించేందుకు చొరవ చూపుతానని హామీనిచ్చారు. 'ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడూ అక్కడి ప్రజలు తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. దీన్ని ఇప్పటికే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లా' అని ఆయన తెలిపారు. ఆయనతో పాటు కుమారుడు అకీరా నందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద సాయి పాల్గొన్నారు.

## వంశీకి ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

- మొదటి పేజి తరువాయి

'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'గన్నవరంలో తెదేపా వారు తనపై ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ జడ్జి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చి, అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేశారు. తమ బండారం బయటపడిందని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేయడానికి చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చినరోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, తెదేపా కార్యకర్తలు వెళ్లి వారిని భయపెట్టడం సబబేనా? మీ కక్షలు తీర్చుకోవడానికి వ్యవస్థలను ఇన్ని రకాలుగా వాడుకుంటారా? అధికారం ఉందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం, అధికార దుర్వినియోగం కాదా' అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే తిట్టడం అందరూ చూశారు..

## తలపై కత్తితో పొడిచి.. నోట్లో యాసిడ్ పోసి.. ఏపీలో యువతిపై అత్యాచారం

- మొదటి పేజి తరువాయి

జిల్లా ప్యారంపల్లె గ్రామంలో ఓ యువతిపై ఘోరంగా అత్యాచారం జరిగింది. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా వేధిస్తున్న యువకుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత పాశవికంగా బాధితురాలి నోట్లో యాసిడ్ పోసి, తలపై కత్తితో పొడిచాడు. బాధతో అరుస్తున్నా కనికరించకుండా దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిని అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ వేధింపులకు గురిచేశాడు. ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతుండేవాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. పెళ్లీడుకు వచ్చిన కూతురు అభాసుపాలవుతుందనే భయంతో తల్లిదండ్రులు ఆమెకు సంబంధం కుదిర్చి ఏప్రిల్ 29 న పెళ్లి నిశ్చయం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గణేష్ ఆ యువతిపై కోపం పెంచుకున్నాడు. ఒంటరిగా వెళుతున్న సమయం చూసి యువతిపై దాడి చేశాడు. కత్తితో తలపై పొడిచి, నోట్లో యాసిడ్ పోశాడు. దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. యువతిని గమనించిన స్థానికులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలు చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.

## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు... కూటమి ప్రభుత్వ నిర్ణయం

రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు. నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

## లక్ష్మి నరసింహస్వామి జాతరకు ఆహ్వాన పత్రిక





ఫిబ్రవరి 14 ( సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు చేగుంట మండల ఎమ్మార్వో సత్యనారాయణ కి మరియు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేగరి రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి బేగరి ప్రశాంత్ పాల్గొన్నారు

## ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆల్ ఇండియన్ వాలీబాల్ పోటీలకు ఎంపిక



ఫిబ్రవరి, ( సి కె న్యూస్ ) చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండలం లోనీ, అంగన్వాడి కేంద్రం రామయంపేట్ ప్రాజెక్టు చేగుంట సెక్టార్, కు చెందిన సూపర్ వైజర్ శైలిసువర్ణ విధులు నిర్వహిస్తూనే, క్రీడాలపై పట్టుదలతో ఈనెల 14 నుంచి 18 వరకు చెన్నైలో జరిగే సివిల్ సర్వీస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు, సీడీపీఓ స్వరూప, డిడబ్ల్యూఓ హైమావతి తెలిపారు గత నెల 23 24 తేదీల్లో హైదరాబాదులో ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసేస్ వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రతిభ చూపి ఎంపికైనట్లు తెలిపారు, ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శైనీ సువర్ణ, ఎంపికైనందుకు రాముయంపేట సెక్టర్ కు చెందిన సిడిపిఓ మరియు డిడబ్ల్యూఓ మరియు చేగుంట మండలంలోని, వివిధ గ్రామాల అంగన్ వాడీ టీచర్స్, సంతోషం వ్యక్తపరిచారు,

## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి.

- గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 14 , ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీల తో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీల తో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా?మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? మోనూ ఎలా ఉంది?అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ కు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాల లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరి బిడ్డల భవిష్యత్తుకై..!

- కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం
- రంగంలోకి పీవో రాహుల్.
- విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్.
- విద్య, ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు.
- పీవో చర్యలతో సత్ఫలితాలు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 14 , గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతి కై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటం లో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్,డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏ జీ హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల లో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : ఐటీడీఏ పీవో రాహుల్

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాల బాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందు కు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సుల పై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఏసీఎంవో రమణయ్య, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏ టి డి వో లు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు......!



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 14 ,

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాని కి వీఐపీల తాకిడి రోజు రోజుకి అంతకంతకు పెరుగుతుంది. దేశ నలుమూలల నుండి పేరుగాంచిన ప్రముఖులు భద్రాచలం సీతారామచంద్ర స్వామిని దర్శనానికి రావటమే కాకుండా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్థానాల ఆచరించి ప్రకృతి అందాల నిలయంగా పిలిచే పాపికొండల కు విహారయాత్రకు అత్యంత ఆసక్తి చూపిస్తున్నారు. శుక్రవారం సైతం రామాలయంలో వీఐపీల సందడి నెలకొంది. ఖమ్మం నగర మేయర్ నీరజ తన కుటుంబ సభ్యులతో కలిసి రామయ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతేకాకుండా రోహిణి గ్రూప్ అధినేత రామబ్రహ్మం కమర్షియల్ ఛాంపియన్ అశోక్ రెడ్డి యూనిట్ లీడ్ జీవీఎస్ నాయుడు క్లస్టర్ కమర్షియల్ లీడ్ ఇండియా మోహన్ బాబు తదితరులు భద్రాద్రి రామయ్య దర్శించుకుని స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రామాలయ సందర్శనకు వచ్చే యాత్రికులకు ఆలయ అధికారులు చేపట్టిన ఏర్పాట్ల పట్ల భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు వేసవి నేపథ్యంలో జల ప్రసాదం తో పాటు మజ్జిగను అందించడం భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాన్ని సైతం అందించడం అభినందనీయం అని అభిప్రాయపడుతున్నారు.

## 36000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో.

గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ 36,000 చెక్కును కోమటిరెడ్డి నరసింహారెడ్డికి అందజేసినారు, ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి మల్లారెడ్డి చిల్లర స్వామి పాలకూర్ల మత్స్యగిరి బండారు వెంకటరెడ్డి నల్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లపై తగు చర్య తీసుకోబడును.

- వ్యవసాయ శాఖ అధికారి విచారణ...

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెలువర్తి రోడ్డులో ఉన్న
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆన్లైన్ దరఖాస్తులకు రైతుల నుండి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న శ్రీవిద్య ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుని పై సిపిఎం ఇచ్చిన ఫిర్యాదుతో మండల వ్యవసాయ శాఖ అధికారి అంజనీ దేవి గారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారుల బృందం ఈరోజు ఆన్లైన్ సెంటర్ లో విచారణ నిర్వహించి అతడు



అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలడంతో సిఎస్సి జిల్లా బ్రాంచ్ మేనేజర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలపడం జరిగింది..

ఈ విషయంలో పై అధికారులకు పిర్యాదు చేసిన సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవుతున్న పట్టించుకోని అధికారులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ దాదాపు 20 కిలోమీటర్ల పైన లీకేజీలు ఉన్నాయి నీరు వృధాగా పోతుంది.
మరియు డ్రైనేజీ నీరు పైపులైన్ లో కి వెళ్లడం జరుగుతుంది.

ప్రణాంతకమైన బ్యాక్టీరియా ఫంగస్ లాంటివి వైరస్లు పైప్ లైన్ లోకి వెళితే ప్రజల ప్రాణాలకే ముప్పు వచ్చే ప్రమాదము ఉన్నదని స్థానికులు గగ్గోలు పెడుతున్న అధికారులకు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

వెంటనే తగు చర్య తీసుకోవాలని లేనిచో కలెక్టర్కు కంప్లైంట్ ఇస్తామని మాట్లాడినారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 14.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలో శుక్రవారం సీఎం ఫండ్ రిలీఫ్ చెక్కును.
పోలేపల్లి గౌరమ్మ కుటుంబ సభ్యులకు 60 వేల రూపాయల చెక్కును, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, మస్యగిరిగుట్ట డైరెక్టర్ ఈతప రాములు, మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి బాలకృష్ణ ఎల్ల%శీ%స్వామి మాజీ సర్పంచ్ స్వామి తుమ్మల సత్యనారాయణ రెడ్డి జగన్ శంకరయ్య బాల నరసింహ ఎల్ల స్వామి ఆర్ స్వామి మధు సుదర్శన్ కొక్కల స్వామి, ఉప్పలయ్య లక్ష్మయ్య యాదగిరి మల్లేష్ సత్యనారాయణ గౌడ్ నరసింహ పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్టేడియం మరమ్మత్తులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు
- సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -14:**క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.

క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం పటేల్ స్టేడియంలో 16న 17వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ...

### టోర్న మెంట్ లో ఆడనున్న 17 మండలాల గ్రామీణ సీనియర్ క్రీడాకారులు..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఫిబ్రవరి 14**

ఈ నెల 16- వ తేది నుండి రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 17 మండల స్థాయి ఉమ్మడి ఖమ్మ%శీ% జిల్లా గ్రామీణ సీనియర్ క్రికెట్ క్రీడాకారులతో ఖమ్మం లోని స్థానిక సర్థార్ పటేల్ స్టేడియ%శీ%లో నిర్వహించడం జరుగుతుందని తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని ఉభయ జిల్లాల నిర్వాహక. కన్వీనర్లు మహమ్మద్ మతీన్, సాయి నిరంజన్ తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మాత్రమే నిర్వహించే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో స్టేడియం వద్దకు హాజరు కావాలని చెప్పారు.. ఆధార్ కార్డు దరఖాస్తు చేసుకునే క్రమంలో ఏ మండలం నుంచి క్రీడాకారులు ఆడ దలుచుకున్నారో ఆమండలానికి చెందినదే ఆధార్ కార్డు వుండాలనే నియమ నిభందనలు వున్నాయని నిర్వాహకులు మతీన్ తెలిపారు..

గెలుపొందిన విజేతలకు

ఈ రోలింగ్ ట్రోఫీ ను బాబూరావు జ్ఞాపకార్థముగా ట్రోఫీ ను బహూకరించడం జరుగుతుందని పేర్కొన్నారు..

16 మంది క్రీడాకారులు ఫైనల్ వరకు వుంటారని తెలిపారు. ఇదే తేదీన కల్లూరులో కూడా మ్యాచ్ లు జరుగుతాయని, క్రీడాకారుల జట్ల ఎంపిక డ్రా తీసే కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల కెప్టెన్లు ఇన్చార్జిల సమక్షంలో డ్రా తీయడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కెప్టెన్లు ఉభయ జిల్లాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు..

## వీర జవాన్లకు హిందూ జాగృతం సభ్యుల నివాళులు......



**పెబ్బేరు ఫిబ్రవరి14 (సి కే న్యూస్)**పుల్వామా ఉగ్రదాడి జరిగి నేటికి ఆరేళ్లయింది. ఈ ఘటనలో అమరులైన వీరజవాన్లకు ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం హిందూ జాగృతం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. '2019లో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళులు. మీ త్యాగం, దేశం పట్ల మీ అచంచలమైన అంకిత భావాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు'అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళు లర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి
- వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి
- వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -14:**ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ప్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు.

వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు.

వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు.

మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు.

జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు.

అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు.

అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.



**ప్రముఖ వైద్యులు డా,చీకటి.భారవి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా.నాగేశ్వరరావు లు పిలుపు.**

**డి.వై.యఫ్.ఐ యువజనోధ్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు.**

**డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దీన్.**

**డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ముద్రించిన 2025 డైరీ ఆవిష్కరణ.**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం(ఫిబ్రవరి 14):**ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ ప్రముఖ వైద్యులు డా,చీకటి.భారవి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా.నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు.స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సబ్ కమిటీల పేర్లతో ముద్రించిన 2025 డైరీని ఆవిష్కరించడం జరిగింది.డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్ అధ్యక్షతన డైరీ ఆవిష్కరణ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ సమాజంలో బీజేపీ,మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టి పబం గడుపుతుందని,అమెరికాలో తెలుగు పౌరుల పట్ల ట్రంప్ చర్యలను మోడీ, బీజేపీ ఎందుకు ఖండించడం లేదని వారు ప్రశ్నించారు. నిత్యం యువకుల సమస్యల పరిష్కారానికై డి.వై.యఫ్.ఐ పోరాడుతూనే క్యాలెండర్, డైరీలు తీయడం అభినందనీయం అన్ని వారు అన్నారు.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ వారు పిలుపునిచ్చారు.డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దీన్ మాట్లాడుతూ డి.వై.యఫ్.ఐ యువజనోధ్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుక ఘనంగా



**ఫిబ్రవరి 14, ( సీ కే న్యూస్) చేగుంట:** గిరిజన సాంప్రదాయబద్ధంగా ఆరాధ దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు చేగుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా ఎస్ పి లక్ష్మి నాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి,గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్డ్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, బద్య నాయక్, ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్ర సింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్ , సుభాష్ నాయక్,శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను డి కొటిన ఆటో ఇద్దరు మృతి



**ఫిబ్రవరి 14 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల పరిదిలోని కర్నాల్ పల్లి గ్రామ శివారులో ఆటో డికొని ఇద్దరు మృతి జరిగిన సంఘటన చేగుంట లో జరిగింది, వివరాలకు వెళితే మక్క రాజుపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్పీఎస్ గా పనిచేస్తున్నటువంటి జైత్రం తాండకు చెందిన మాలోత్ రమేష్ (39,)చందాయి పేట్ గ్రామానికి చేందిన ఎర్ర శ్రీనివాస్ (42) వీరు మక్కారాజ్ పేట్ నుండి చేగుంట కు వస్తుండగా కర్నాల పల్లి శివారులో యాక్సిడెంట్ బైక్ ను ఆటో డి కొట్టడంతో మాలోత్ రమేష్ అక్కడికక్కడే చనిపోయారు, ఎర్ర శ్రీనివాస్ ను అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించగా మార్గమధ్యంలో చనిపోయారని చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు, శవాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పరితలించారు,

# కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్


- విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి...... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -14:**సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల గట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలి

- అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి




**సికె న్యూస్ ప్రతినిధి కామేపల్లి:** రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల
దురాజ్ పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈరోజు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొల్ల గట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని, దాదాపు 1,000 సంవత్సరాలకు పైగా జాతర నడుస్తున్నట్లు, నాటి కళ్యాణి చాళుక్యులు 11 వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మ ను శక్తి రూపిణి గా భావించి ఉంద్ర కొండపై రెండు గుడులను కట్టి జంతుబలి తో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుంది. ఈ జాతర కార్యక్రమానికి యాదవులు కురుమలే కాకుండా నాలుగు ఐదు రాష్ట్రాల నుండి అనేక సంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు 70 లక్షల మంది కి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అన్ని ఏర్పాట్లు మొదటి నుంచి భారీ ఎత్తున చేపట్టారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ జాతర రాష్ట్ర పండుగగా గుర్తింపు నోచుకోకపోవడం దురదృష్టకరమని, ఈ విషయమై ప్రతి అధికారిని ప్రజాప్రతినిధుల్ని కోరడం విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఈ పండుగను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రకటించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేదు ఈ విధంగా యాదవులు బ్రహ్మాండంగా జరిపేసదర్ పండుగను, ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషదాయకమని, అదేవిధంగా గొల్లగట్టు లింగమంతుల జాతర మాఘమాసపు పౌర్ణమి నుండి ఐదు రోజులు పాటు జరుగుతుందని, రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు జాల శ్రీను యాదవ్ జక్కుల బ్రహ్మయ్య సత్తి చిట్టిబాబు కేత బోయిన రాంబాబు మేకల అశోక్ , చిన్న పోయిన సత్యం చిన్నబోయిన కృష్ణ కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు మంద నాగేశ్వరరావు చింతల వెంకయ్య ఎర్రగడ్డ రామచంద్రయ్య మేకల మహేష్,లాల్ కృష్ణ
మలాదివెంకన్న మల్లాది లింగన్న తదితరులు పాల్గొన్నారు

## కులగణ సర్వేలో మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్క.

- ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి.
- హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి.
- ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణి లో వినతులు అందజేయాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడారు.

రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 28లక్షలని,ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగ సభను మున్నూరుకాపు లు విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. జనాభా లెక్కలో తక్కువచేసి తమను చూపంచడం వల్ల రిజర్వేషన్ ప్రతీపాదికన అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు,రాజకీయ పార్టీల సీట్ల కేటాయింపులో తమకు తీవ్ర అన్యాయం జరుగనుందని ఆవేదన వ్యక్తంచేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళైన ఇప్పటికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రాతిపదిక నేటికి ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ ఆర్థికంగా వెనుకబడినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి సంక్షేమ ఫలాలు దూరమవ్వడం బాధాకరం అన్నారు.రిజర్వేషన్ లో మాసంఖ్యను తగ్గించి, మా మాత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన ప్రభుత్వానికి భవిష్యత్ లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోట సత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

# పేరుపేరునా పెన్షన్ పడుతుందా అని అడిగిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు ఫిబ్రవరి14 (సి కే న్యూస్)** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని ఓ అవ్వ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.అది చూసి జనం సంతోషం వ్యక్తం చేశారు. తమ నాయకుడు ప్రజా నాయకుడని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పర్యటించారు.ఈ క్రమంలో రంగాపురం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే వద్దకు రాగా, ఎమ్మేల్యే ఆమెను ఆప్యాయంగా 'అవ్వా బాగున్నావా' అని పలకరించారు. ఈ క్రమంలోనే సదరు అవ్వ ఎమ్మెల్యేను ఆలింగనం చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు.ప్రభుత్వం నుండి పింఛను వస్తుందా? అని ఎమ్మెల్యే అడగ్గా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతినెల పించన్ అందుతుందని కాంగ్రెస్ సర్కారు వృద్ధులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాకే తమకు తాగునీటి కష్టాలు తీరాయని, ప్రతి నెల టైంకు పించాన్ అందుతుందని అవ్వ చెప్పింది.కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీనిచ్చారు. అందరి క్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. సదరు వృద్ధురాలి యోగక్షేమాలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే తనతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల ఆ వృద్ధ మహిళ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసింది.

# గిరిజన సంఘాలను ఆశ్రయించిన బాధ్యులు. మాకు న్యాయం చేయండి.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు.ధర్మసోత్ దశరథ్ నాయక్ ను ఒక గిరిజన మహిళ మమ్మల్ని ఆదుకోండి సార్ అంటూ వేడుకొనెను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు. జిల్లా. చింతలపూడి మండలం నామవరం గ్రామ వాస్తురాలు. ముడ్.గణేష్ గారి భార్య భూక్య.ఐశ్వర్య వయసు 25 సంవత్సరాలు.

నేను చింతలపూడి గ్రామానికి చెందిన ఎస్టీ లంబాడి కులమునకు చెందిన దానను నేను నా భర్త నా కుటుంబ పోషణకు అర్థం. రామచంద్రరావు బంజర్ గ్రామమునకు చెందిన. అలుగోజు.చిన్నస్వామికి గల. మూడు ఎకరాల పామాయిల్ తోటను కౌలుకు తీసుకొని అందులో వేరుశెనగ పంటను పండించాము. అందుకుగానో పెట్టుబడి నిమిత్తం మాకు సదరు నరసింహస్వామి వీ ఎం బంజర గ్రామంలో గల హనుమంతరావు వద్ద నుండి అవసరమైన ఎరువులు. మరియు పురుగుల మందులు ఇప్పించినారు పంట చేతికి వచ్చిన తర్వాత అట్టి బాకిను చెల్లించగలరని చిన్నస్వామి కి హామీ ఇవ్వగా నా వద్ద నుండి ప్రాంసరీ నోటు తీసుకొని సదురు హనుమంతరావు కొట్టు వద్ద అప్పు ఇమ్మని చెప్పినారు.తీసుకున్న అప్పును కొంత మొత్తం చెల్లించినాను వేరుశనగ పంటను కౌలుకు వేసి కళ్ళంలో ఆరబెట్టినాము. కళ్ళం వరదకు భూమి యజమాని అయినా చిన్న నరసింహస్వామి. వచ్చి మీరు షాప్ యజమానికి డబ్బులు ఎందుకు కట్టలేదు అంటూ మాతో గొడవ పెట్టుకొని మమ్మల్ని నోటికి వచ్చిన మాటలతో తిట్టి లంబాడి లంజా లంజా కొడుకుల్లారా. కులం తక్కువ వాళ్ళు. మీ అమ్మ. మీలాంటి వారికి పొలం ఇవ్వడమే తప్పు మీరు నా ముందుకు వచ్చి మాట్లాడేవారా అంటూ నానా దుర్భాషలాడి మమ్మల్ని కులం పేరుతో దూషించి అవమానించినాడు అతని ట్రాక్టర్ తో మా పంటను ఇంటికి తీసుకెళ్ళినాడు మీరు డబ్బులు కట్టిన తర్వాతే పంటను ఇస్తామన్నాడు మేము పది రోజుల తర్వాత అనగా 06.2.2025 తేదీన డబ్బు కడదామని తీసుకెళ్లగా సదరు నరసింహస్వామి ఇంటి వద్ద ఎవరు లేరు మేము ఫోన్ ద్వారా విషయం తెలుసుకోగా మీ పంటను అమ్మేసుకున్నాను మీ దిక్కున చోట చెప్పుకోండి రా. అంటూ లంబాడి లంజకొడుకుల్లారా.మిమ్మల్ని చంపేస్తానని నాకు పొలిటికల్ లీడర్ లు.నాకు రాజకీయ నాయకుల అండ దండలు ఉన్నాయి.మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ నానా విధాలుగా దుష్మ దుర్భాషలాడి మమ్మల్ని బ్రహ్మాంతులు గురి చేస్తున్నాడు.

మేము. 7.2.25. తేదీన వి ఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి కంప్లీట్ ఇచ్చినాము ఎస్సై అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు కనుక మీరైనా స్పందించి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

దశరథ నాయక్ మాట్లాడుతూ. ఖమ్మం సిపి. సునీల్ దత్ తో కలిసి మాట్లాడితే పెనుబల్లి సిఐ కి కలవండని చెప్పడం జరిగింది సిఐ కి జరిగిన విషయం మొత్తం చెప్పడం జరిగింది. బాధ్యులకు తగిన న్యాయం చేస్తానని సిపి హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. నంగార బేరీ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు. బానోత్ భద్ర నాయక్ రాష్ట్ర కార్యదర్శి. గుగులోత్ కృష్ణా నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షుడు. పండు నాయక్.తల్లాడ మండల అధ్యక్షుడు.బానోత్ నందు నాయక్. నాగరాజు నాయక్. బద్రు నాయక్. కృష్ణా నాయక్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి





- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి :** దామోదరం సంజీవయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య పనిచేయడం గర్వకారణమని అన్నారు. అతి పిన్నవయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ పరిస్థితులను ఎదుర్కొని, కష్టపడి చదువుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక పదవులు నిర్వహించి దేశానికి విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యసాధనకు కృషిచేయాలన్నారు. ఇటువంటి మహానుభావులను ప్రతి రోజూ స్మరించుకోవాలని, వారి చరిత్రను భావి తరాలకు తెలియజేయాలని, వారు నేర్పిన నైతిక విలువలను పాటించాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, ఇంచార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి , కె.ఆర్.ఆర్.సీ ప్రత్యేక ఉప కలెక్టర్ సుబ్బలక్ష్మి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, సంక్షేమ సహాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోజాకు బిగిస్తున్న ఉచ్చు

ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.

## నెక్స్ట్ కోడాలేనా

వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్స్ట్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి. టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్స్ట్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

## చికెన్ ప్లేస్ లోకి మటన్...

వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్యక్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడంతో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్ల అమ్మకాలు పడిపోతు న్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నా రు. దీంతో ఒక్కసారిగా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబో మంటున్నారు నిర్వాహకులు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం కర్రీ వరకు మటన్ వండుతుంటారు.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే



వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు. వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల దృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది. కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు. వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు. ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.

కేసు ఏంటీ..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

పక్కాగా సెక్షన్లు

వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు

# రిలాక్స్ మూడ్ లో చంద్రన్న




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పథ్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పథ్నాలుగేళ్లు చంద్రబాబు నిర్వరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు. తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు. అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద 1995 నాటి చంద్రబాబుకు 2025 నాటి చంద్రబాబుకు మధ్య ముప్ఫయి ఏళ్ల తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నది పార్టీవర్గాల టాక్.

# గ్రాడ్యేయేట్ ఎన్నికల ప్రచార జోరు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రెయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే.

ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తెలుతున్న విషయం.ప్రజాప్రతినిధులప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో నాటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్ణయించింది. ఆ కారణంతో ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని సుప్రీం న్యాయమూర్తులు నిర్ణయించారు. నిజానికి ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పెండింగ్ లో పడడానికి చాలా కారణాలుంటున్నాయి.లోక్‌సభకు తాజాగా ఎన్నికైన 543 మందిలో 46 శాతం అంటే 251 మంది నేరచరితులు ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ ఒంటఖీ రిపోర్ట్ ఇచ్చింది. ఈ 251 మందిలో 27 మంది ఆల్రెడీ దోషులుగా తేలారు. నేర చరితులు ఇంత భారీ సంఖ్యలో లోక్ సభకు ఎన్నికవడం ఇదే మొదటిసారి అని ఏడీఆర్ చెబుతోంది. అందుకే ఈ సబ్జెక్ట్ హాట్ టాపిక్ గా మారుతోంది. 2014 ఎన్నికల్లో 34 శాతం అంటే 185 మంది, 2009లో 30 శాతం అంటే 162 మంది, 2004లో 23 శాతం అంటే 125 మంది క్రిమినల్ కేసులున్న వారు లోక్‌సభకు ఎన్నికైనట్లు ఏడీఆర్ ఇప్పటికే రిపోర్ట్స్ ఇచ్చింది. సో ఒక ఫ్రేమ్ వర్క్ రావాల్సిన అవసరమైతే కనిపిస్తోంది. మిగితా పనులు వేరు.. చట్టాలు చేసే చట్టసభలు వేరు. అక్కడ చట్టాలను ఉల్లంఘించే వారు ఉంటే సమస్యలు పెరుగుతాయన్నది ప్రజాస్వామిక వాదుల ఆందోళన. మరి ఈ విషయంలో కేంద్రం, ఎన్నికల సంఘం, అత్యున్నత న్యాయస్థానం ఎలా ముందుకు వెళ్తాయి.. విచారణ ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. పోటీ చేసే విషయంలో ఎలాంటి కొత్త రూల్స్ వస్తాయన్నది తేలాల్సి ఉంది.

# టైప్-1, టైప్-2 డయాబెటిస్ కాదు.. మధుమేహం ఐదు రకాలు, వాటికి కారణాలివీ..



ప్రస్తుతం పెద్ద సంఖ్యలో ప్రజలు బాధపడుతున్న సమస్య మధుమేహం (షుగర్). ఇందులో రెండు రకాలు ఉంటాయని ఇప్పటివరకు అందరికి తెలుసు. ఒకటి వంశపారంపర్యం, జన్యుపరంగా వచ్చే టైప్-1 డయాబెటిస్ కాగా.. రెండోది మన జీవన శైలి, బహిర్గత కారణాలతో వచ్చే టైప్-2 డయాబెటిస్. కానీ మధుమేహం వచ్చేందుకు గల కారణాలు, ఇతర అంశాలను విశ్లేషించిన స్కాండినేవియా శాస్త్రవేత్తలు.. మధుమేహంలో ఐదు రకాలను ప్రతిపాదించారు. దానివల్ల మధుమేహం నిర్ధారణ నుంచి.. చికిత్స వరకు చాలా సులువుగా ఉంటుందని వారు చెబుతున్నారు. మరి ప్రస్తుతం మధుమేహంలో ఉన్న రకాలు.. కొత్తగా శాస్త్రవేత్తలు చెబుతున్న రకాలు, కారణాలు ఇతర అంశాలను పరిశీలిద్దాం..

రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు పరిమితికి మించి ఎక్కువగా ఉండడాన్నే మధుమేహంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం దీనిని రెండు రకాలుగా వర్గీకరించారు. ఒకటి టైప్-1, రెండోది టైప్-2 డయాబెటిస్.

**టైప్-1 డయాబెటిస్:** రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు తోడ్పడే ఇన్సులిన్ అసలు ఉత్పత్తి కాకపోవడం టైప్-1 డయాబెటిస్ గా చెప్పవచ్చు. శరీరంలో ఇన్సులిన్ ను ఉత్పత్తి చేసేది పాంక్రియాస్ గ్రంథి. అయితే శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా పాంక్రియాస్ గ్రంథిలోని కణాలపై దాడి చేయడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఈ సమస్యకు జన్యు పరమైన కారణాలు ఎక్కువగా ఉంటాయి. టైప్-1 డయాబెటిస్ చాలా వరకు చిన్న వయసులోనే మొదలవుతుంది.

**టైప్-2 డయాబెటిస్:** ఈ తరహా మధుమేహంలో శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా.. అసలు ఇన్సులిన్ ను శరీరం వినియోగించుకోలేక పోతుంది. అంటే ఇన్సులిన్ ఉత్పత్తి అవుతున్నా కూడా.. శరీరంలోని కణాలు దానికి స్పందించని స్థాయిలో నిరోధకత సమస్య తలెత్తుతుంది. మారుతున్న మన జీవన శైలి, ఊబకాయం, పలు రకాల వ్యాధుల వంటివి టైప్-2 డయాబెటిస్ కు కారణమవుతాయి. సాధారణంగా ఇది మధ్య వయసులో అంటే 40 - 45 ఏళ్ల వయసులో మొదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

కొత్త ప్రతిపాదనలు ఏమిటి?

స్కాండినేవియన్ శాస్త్రవేత్తలు మధుమేహం అంశంపై స్వీడన్, ఫిన్లాండ్ దేశాల్లో విస్తృతంగా పరిశోధన చేశారు. వారు గుర్తించిన, ప్రతిపాదిస్తున్న అంశాలతో 'ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజిల్' జర్నల్ లో వ్యాసం కూడా ప్రచురితమైంది. దాని ప్రకారం.. శాస్త్రవేత్తలు ఐదు రకాల మధుమేహాన్ని ప్రతిపాదించారు. అందులో ఒకటి టైప్-1 తరహా మధుమేహం కాగా.. మిగతా నాలుగు టైప్-2 మధుమేహంలో ఉప వర్గాలుగా చెప్పవచ్చు. వీటిని క్లస్టర్లుగా పేర్కొన్నారు.

**మధుమేహంలోని ఐదు రకాలు ఇవే..**

క్లస్టర్-1: దీనిని 'సీవర్ ఆటో ఇమ్యూన్ డయాబెటిస్ (రోగ నిరోధకత వ్యవస్థ పొరపాటు కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)గా పేర్కొన్నారు. పాంక్రియాస్ వ్యాధి నిరోధక వ్యవస్థ దాడి చేయడం కారణంగా.. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి కాదు. ఊబకాయం వంటి సమస్యలేమీ లేకున్నా చిన్న వయసులోనే వచ్చే మధుమేహం ఇది. దీనికి జన్యుపరమైన అంశాలు కారణమవుతాయి.

**క్లస్టర్-2:** ఇది 'సీవర్ ఇన్సులిన్ డిఫిసియెంట్ డయాబెటిస్ (ఇన్సులిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉండే తీవ్రమైన డయాబెటిస్)'. ఈ తరహా మధుమేహంలోనూ ఇన్సులిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉంటుంది. ఊబకాయం వంటివి లేకున్నా.. చిన్న వయసులోనే ఈ సమస్య తలెత్తుతుంది. అయితే ఇందులో వ్యాధి నిరోధక వ్యవస్థ పాంక్రియాస్ గ్రంథిపై దాడి చేయడం వంటివేమీ ఉండవు. కానీ పాంక్రియాస్ గ్రంథి కణాల్లోనే స్వతహాగా లోపాలు ఉండి.. అవి తగినంతగా ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయలేకపోతాయి. దీనికి జన్యు పరమైన అంశాలు కారణమయ్యే అవకాశముంది.

**క్లస్టర్-3:** దీనిని 'సీవర్ ఇన్సులిన్ రెసిస్టెంట్ డయాబెటిస్ (ఇన్సులిన్ కు నిరోధకత కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)'గా చెప్పవచ్చు. అధిక బరువు, ఊబకాయం ఉన్నవారికి వచ్చే మధుమేహం ఇది. వారిలో ఇన్సులిన్ తగిన మోతాదులో తయారవుతున్నా.. శరీర కణాలు దానిని వినియోగించుకోవు. ఇది మన జీవనశైలి మార్పులు, ఊబకాయం, కొన్ని రకాల వ్యాధుల వల్ల వస్తుంది.

**క్లస్టర్-4:** ఇది 'మైల్డ్ ఒబేసిటీ రిలేటెడ్ డయాబెటిస్ (ఊబకాయం కారణంగా వచ్చే డయాబెటిస్)'. ఊబకాయం, అధిక బరువు కారణంగా వచ్చే స్వల్ప స్థాయి మధుమేహం ఇది. క్లస్టర్-3 డయాబెటిస్ తరహాలో ఇది తీవ్రంగా కాకుండా స్వల్ప స్థాయిలో ఉంటుంది. బరువు తగ్గిపోవడం, తగిన చికిత్స చేయించుకుంటూ ఔషధాలు వినియోగించడం వల్ల దీనిని పూర్తిగా నియంత్రణలో ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

**క్లస్టర్-5:** దీనిని 'మైల్డ్ ఏజ్ రిలేటెడ్ డయాబెటిస్ (వయసు పెరగడం కారణంగా వచ్చే మధుమేహం)'గా పేర్కొన్నారు. ఇది దాదాపుగా క్లస్టర్-4 డయాబెటిస్ తరహాలోనే స్వల్ప స్థాయిలో ఉంటుంది. అయితే దీనిలో ఊబకాయం లేకున్నా కూడా.. వృద్ధాప్యం దరి చేరడం కారణంగా మధుమేహం వస్తుంది. సాధారణంగా 45-50 ఏళ్లు వయసు దాటాక ఈ సమస్య తలెత్తుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మందులు వాడితే నియంత్రణలో ఉంచుకోవడం సులభమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**అన్నింటికీ ఒకే తరహా చికిత్స అయితే ఎలా?**

శాస్త్రవేత్తలు చెప్పిన అంశాల ప్రకారం.. మొదటి, రెండో కస్టర్ల మధుమేహం రకాల్లో ఎంతో తేడా ఉంది. కానీ ప్రస్తుతం ఈ రెండూ కూడా తీవ్రస్థాయి టైప్-1 డయాబెటిస్ కిందే పరిగణిస్తున్నారు. అందువల్ల ఒకే రకమైన చికిత్స అందించే పరిస్థితులు ఉంటున్నాయి. దీనివల్ల బాధితులకు ఉపశమనం అందదు.

కస్టర్-3 మధుమేహంతో బాధపడేవారిలో కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని గుర్తించారు. క్లస్టర్-2 తరహా మధుమేహం కారణంగా రెటినోపతి (కంటిచూపు దెబ్బతినడం) సమస్య వస్తుందని తేల్చారు.

ఇక కస్టర్-4, క్లస్టర్-5 రకాల మధుమేహాన్ని నియంత్రించుకోవడానికి సులభమైన మార్గాలు ఉన్నాయి. కానీ వాటిని కూడా పూర్తిగా తీవ్ర స్థాయి మధుమేహం కిందే పరిగణించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

కొత్తగా వర్గీకరించిన ప్రకారమైతే.. ఏ క్లస్టర్ కు సంబంధించిన సమస్యకు దానికి తగిన చికిత్సా విధానం, ఔషధాలు వినియోగించడానికి ఆస్కారం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

**తగిన చికిత్స అందించేందుకు వీలవుతుంది..**

మధుమేహాన్ని ఇలా ఐదు రకాలుగా వర్గీకరించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, ప్రత్యేకమైన కారణాన్ని గుర్తించి దానికి తగినట్టుగా చికిత్స అందించవచ్చని ఓహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ కేథలీన్ వైన్ చెప్పారు. అయితే ప్రస్తుతమున్న డయాగ్నసిస్ (వ్యాధి నిర్ధారణ) విధానం అలాగే ఉంటుందని... అందులో ఉప వర్గాలకు అనుగుణంగా డయాగ్నైజ్ చేస్తారని తెలిపారు. ఈ సరికొత్త విధానంపై అంతర్జాతీయ శాస్త్రవేత్తలు దృష్టి పెట్టారని.. మరింతగా పరిశోధన చేసి దీనిని అమలు చేసే అవకాశముందని వెల్లడించారు.

# నిద్రకు ముందు వాము, సోంపు టీ.. శరీరంలో వచ్చే మార్పేమిటో తెలుసా?

**మన శరీరానికి ఎంతో మేలు చేసే పదార్థాల్లో వాము, సోంపు రెండింటికీ స్థానం**

**జీర్ణ వ్యవస్థ నుంచి ఇమ్యూనిటీ దాకా ఎన్నో ప్రయోజనాలు**

**అలాంటివి రెండింటినీ కలిపి తీసుకుంటే వచ్చే లాభాలపై నిపుణుల సూచనలు**



మన శరీరానికి వాము, సోంపు రెండూ కూడా ఎంతో మేలు చేస్తాయి. ఆహారం సరిగా జీర్ణం అవడం నుంచి ఇమ్యూనిటీ దాకా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తాయి. అలాంటిది రెండింటినీ కలిపి తీసుకుంటే... అది కూడా రాత్రి నిద్రకు ముందు టీ చేసుకుని తాగితే మరింత ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ దీనిని అలవాటు చేసుకుంటే జరిగే మేలు ఏమిటో వివరిస్తున్నారు.

**నిద్రకు ముందు తీసుకునేవే కీలకం**

రోజూ రాత్రి నిద్రపోవడానికి ముందు చేసే డిన్నర్, తాగే డ్రింక్స్ మీ ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే... రాత్రి భోజనం, డ్రింక్ తర్వాత శరీరానికి పూర్తి విశ్రాంతిని ఇస్తారు, సుమారు ఏడెనిమిది గంటల పాటు మరేమీ తీసుకోరు. ఆ సమయంలో శరీరం దెబ్బతిన్న కణాలు, ఇతర భాగాల రిపేరింగ్ పనులు చేసుకుంటుందని వివరిస్తున్నారు. అలాంటి సమయంలో శరీరానికి మేలు చేసే, జీవక్రియలను ఉత్తేజపరిచే డ్రింక్ తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. అందుకోసం వాము, సోంపులతో చేసిన టీ అద్భుతంగా పనిచేస్తుందని స్పష్టం చేస్తున్నారు.

**ఉబ్బరం, గ్యాస్ సమస్యకు చెక్...**

వాము, సోంపు రెండూ కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలోని కొన్ని పదార్థాలు జీర్ణ రసాల విడుదలను ఉత్తేజితం చేసి.. ఆహారం బాగా జీర్ణమయ్యేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యకు చెక్ పడుతుందని వివరిస్తున్నారు. రాత్రి నిద్రకు ముందు ఈ రెండింటితో చేసిన టీ తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఇబ్బందులు తగ్గుతాయని, మంచి నిద్రకు తోడ్పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం...**

వాములో మనలో ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గించే లక్షణాలు ఉన్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇక సోంపుకు స్వల్పంగా మత్తు కలిగించే లక్షణం ఉంటుందని వివరిస్తున్నారు. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మనలో నాడీ వ్యవస్థకు విశ్రాంతి భావన వస్తుందని... ఒత్తిడి తగ్గి మంచి నిద్రకు తోడ్పడుతుందని పేర్కొంటున్నారు.

**శరీరాన్ని పరిశుభ్రం చేయడం...**

వాము, సోంపు రెండింటిలో కూడా మన శరీరంలో నుంచి విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపించే లక్షణాలు ఉన్నాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇవి కిడ్నీల పనితీరును కూడా మెరుగుపరుస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా మన శరీరం రోజూ రాత్రి విశ్రాంతి సమయంలో విష పదార్థాలు, వ్యర్థాలను క్లీన్ చేస్తుందని... అదే సమయంలో వాము, సోంపు టీ తీసుకోవడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొంటున్నారు.

## నేహా శర్మ ఆరాధ్య క్లిక్‌లు అద్భుతంగా కనిపిస్తున్నాయి




# మోడ్రన్ చీర బ్లౌజ్‌లో ఖుషి హొయలు

ఆధునికంగా ఉండాలి.. సాంప్రదాయానికి కించిత్ భంగం కలగకూడదు. చూడగానే హుందాగా ఉంటూనే, నేటి జెన్ జెడ్ స్టైల్ ని ఆవిష్కరించడమెలానో ఇదిగో ఇక్కడ ఖుషి కపూర్ చీర లుక్ చూస్తే అర్థమవుతుంది. క్లాసీగా కనిపిస్తూనే, స్టన్నర్ అనిపించింది. ఖుషీకపూర్ మాస్టర్ క్లాస్ డిజైనర్ శారీ హెడ్ టర్నర్ అని పొగిడేస్తే తప్పేమీ కాదు. ఈ చీరకు తగ్గట్టే డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ ఆభరణాలతో ఖుషి ధగధగా మెరిసిపోతోంది.


ఖుషి నటించిన 'లవ్‌యాపా' విడుదలకు సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో ఖుషి చాలా బిజీగా ఉంది. అదే సమయంలో తనలోని స్టైల్ కంటెంట్ ని అన్నివిధాలుగా ఎలివేట్ చేస్తూనే ఉంది. వీలున్న ప్రతి వేదికపైనా డిజైనర్ లుక్స్ పరంగా కొత్తదనం కోసం ప్రయత్నిస్తోంది. చీరలో, డిజైనర్ కుర్తాలు, మోడ్రన్ దుస్తుల్లో, బికినీల్లో ఖుషి ఫోజులు వైరల్ అవుతూనే ఉన్నాయి.

ఖుషి కపూర్ ది ఆర్చీస్ తో నటిగా పరిచయమైంది. ఇప్పుడు లవ్ యాపాతో పెద్దతెరకు పరిచయమవుతోంది.

ఇంతకుముందే లవ్ యాపాను ప్రమోట్ చేసే ఒక క్రియేటివ్ వీడియోని ఖుషి స్వయంగా లాంచ్ చేయగా అది వైరల్ గా మారింది. ఇందులో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటించాడు. ఇది తమిళ హిట్ చిత్రం లవ్ టుడే కి అధికారిక రీమేక్. పాటలు పోస్టర్లు, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాతో విజయం సాధిస్తే, ఖుషీకి అది గుడ్ స్టార్ట్ అవుతుంది. ఏం జరగనుందో వేచి చూడాలి.



## బ్లాక్ డ్రెస్‌లో పూజా హెగ్డే హై గ్లామర్ ట్రీట్



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే ప్రతి ఒక్క ఫోటోషూట్‌తో తన స్టైల్ ను మరో లెవెల్ కు తీసుకెళ్తుంది. తాజాగా ఆమె బ్లాక్ డ్రెస్‌లో పోజులిచ్చిన ఈ కొత్త ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరింత గ్లామర్ కలబోసిన ఈ లుక్ ఆమెకు మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టింది. బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో, ట్రెండీ డిజైన్‌లో ఉన్న ఈ డ్రెస్సింగ్ స్టైల్ ఆమెను హై ఫ్యాషన్ లుక్‌లోకి తీసుకెళ్లింది. పూజా హెగ్డే అవుట్‌ఫిట్స్ ఎప్పుడూ క్లాసీగా, స్టైలిష్‌గా ఉంటాయి. ఈ సారి ఆమె ధరించిన బ్లాక్ డ్రెస్, థ్రెడ్ వర్క్ డిజైన్, స్లీవ్‌లెస్ ఫిట్ కట్ విత్ స్లిట్ స్టైల్ కలిపి లుక్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. పెర్‌ఫెక్ట్ మేకప్, స్టేట్‌మెంట్ ఇయరింగ్‌లు, కాంపాక్ట్ హెయిర్ స్టైల్ అన్నీ కలిసి ఆమెను రెడ్కార్పెట్ రిచ్ లుక్‌లో చూపించాయి. ఈ ఫోటోలలో కళ్లతోనే ఆకర్షణ కలిగించేలా ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే నిజంగా పూజా హెగ్డే తన గ్లామర్ స్టైల్‌లో యునీక్ అని మరోసారి నిరూపించుకుంది. హైహీల్స్, లైటింగ్ ఎఫెక్ట్, బ్యాక్‌డ్రాప్ అన్నీ కలిపి ఈ ఫోటోషూట్‌ను హై స్టాండర్డ్‌కు తీసుకెళ్లాయి. ఈ ఫోటోలు ఆమె లేటెస్ట్ ప్రాజెక్ట్ ప్రమోషన్‌లో భాగమా లేక వేరే స్పెషల్ కంటెంట్‌గా వచ్చాయా అనేది ఇంకా క్లారిటీ లేదు. ఇక ఈమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్ అన్నది ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్‌లను సెట్ చేసేలా ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే ప్రతి ఫోటోకి లక్షలల్లో లైక్స్ రావడం చూస్తుంటే అభిమానులు ఎంతగానో కనెక్ట్ అవుతున్నారని అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ బ్లాక్ డ్రెస్ లుక్ పూజా కెరీర్‌లో మరొక ట్రెండింగ్ ఫ్యాషన్ మూమెంట్‌గా నిలిచిపోవడం ఖాయం. ఇప్పటికే పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న పూజా హెగ్డే, విజయ్ 69లో కూడా మెయిన్ హీరోయిన్ గా కనిపించబోతోంది. అలాగే హిందీలో కూడా పలు సినిమాలు లైన్ లో ఉన్నాయి. ఇక తెలుగులో ఈమధ్య అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అయినప్పటికీ తన అందంతో సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకుంటోంది.

## కేతికా శర్మ సౌత్ విలేజ్ వైబ్స్: ఒక మెరుపు!

